

నేడు పలమనేరులో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరంలో ప్రత్యేక ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏప్రిల్ 28న సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా కేంద్రంలో జరుగు ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

ప్రజా అవసరాలను విస్మరించి..

పెత్తనం కోసం ఒప్పందాలు వద్దు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

ప్రజాశక్తి- తిరుపతి సిటి: అమెరికా ఆర్థిక పుష్టి కోసం, ప్రపంచ దేశాలపై పెత్తనం కోసం ట్రంప్ నిర్ణయాలను అంగీకరిస్తే భారతదేశానికి మరణ శాసనం రాసుకున్నట్లేనని, ఏ దేశ ప్రభుత్వాలు కానీ ఆ దేశ ప్రజల అవసరాల కోసం ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకుంటారే తప్ప, ఆ దేశంపై పెత్తనం ఇచ్చేందుకు కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలను పురస్కరించుకుని సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ట్రంప్ దూకుడు- భారత్‌పై ప్రభావం' అనే అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షతన యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ దేశంలోని ధనవంతులకు మరింత మేలు చేకూరేందుకు రకరకరకాల నిర్ణయాలు తీసుకున్నారు. అందులో విదేశీ ఎగుమతులు, దిగుమతలపై సుంకాల పెంపు నిర్ణయం ఒకటి అన్నారు. ఈ విధానం వల్ల భారత ఆర్థిక రంగంపై తీవ్రప్రభావం చూపుతుందన్నారు. ద్వైపాక్షి ఒప్పందం పేరుతో ఇరుదేశాలకు సంబంధించి సుంకాల్లో ఎగుమతులు, దిగుమతులు 10శాతం ఉంటుందని చెప్పుతున్నా, పది శాతం డాలర్‌కు, పది శాతం రూపాయికి చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. పైగా మన ఉత్పత్తులు పెద్దగా వారికి వినియోగం లేకపోయిన, అమెరికా నుంచి వచ్చే పాల ఉత్పత్తులు అందకపోతే దేశా సహకార రంగం డీలాపడిపోతుందని గుర్తు చేశారు. నీటిని వ్యాపారీకరణంగా చూడడం చాలా ప్రమాదకరమని దీని వల్ల వ్యవసాయరంగం కుదేళ్లు అవుతుందన్నారు. గత ఐదారు సంవత్సరాలు తర్వాత వ్యవసాయ సంక్షోభం తీవ్రతరం అవుతోందన్నారు. మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో అమెరికా సుంకాల ఒప్పందం మరింత ప్రమాదకరమన్నారు. వాస్తవానికి భారత్‌పై పెత్తనం చలాయించేందుకు ట్రంప్ చూస్తున్నారని, అందులో భాగంగా మోదీతో మంతనాలు జరిపేందుకే ఆ దేశ ఉపాధ్యక్షులు వాన్స్ భారత్‌లో పర్యటించి, మోదీతో మంతనాలు జరిపారన్నారు. వాస్తవానికి ఎగుమతులు, దిగుమతలు విషయంలో రష్యా, భారత్‌కు తక్కువ ధరకు సుఖాయి యుద్ధ విమానాలను సరఫరా చేస్తామంటున్నా వాటిని కొనుగోలు చేయకూడదని అమెరికా భారత్‌ను ఆదేశిస్తున్నారని, ఇరాన్, రష్యా నుంచి తక్కువ ధరకు పెట్రోల్ డీజల్, గ్యాస్ సరఫరా చేస్తామంటే దాన్ని కాదని అధిక ధరలకు అమెరికా వద్ద కొనుగోలు చేయడం శోచనీయమన్నారు. పైగా రష్యా రూపాయితోనే విక్రయాలు చేస్తానంటుందని, ఈ విధానం వల్ల అదే రూపాయిని వారు వినియోగించాలంటే తప్పనిసరి పరిస్థితుల్లో భారత్ ఉత్పత్తులనే కొనాల్సి ఉంటుందని, డాలర్ చెల్లింపులైతే ఉత్పత్తులు వారికి నచ్చిన చోట కొనుగోలు చేయవచ్చని, రష్యా హామీ భారత్‌కు రెండు వైపుల మేలు చేస్తుందన్నారు. అయినా దాన్ని వద్దనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలపై పెత్తనం కోసమే ట్రంప్ సుంకాలు పెంచారని, దీనికి చైనా దీటుగా స్పందిస్తే మధ్యమార్గం కోసం అన్వేషిస్తున్నారని, కానీ భారత్ ట్రంప్ సవాసానికి ఉవ్విళ్లూరుతుందన్నారు. దేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని ట్రంప్‌కు మోదీ తాకట్టు పెట్టాడని విమర్శించారు. పహల్గామ్ ఘటనలు ప్రతి ఒకరు ఖండించాలని, కానీ ఉగ్రవాదాన్ని అరికట్టాలంటే స్థానికుల సహకారం కూడా అవసరమని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. భారత ప్రయోజనాలు కాపాడేందుకు అమెరికా విధానాన్ని వ్యతిరేకించాలని, దేశం స్వతంత్ర వైఖరి అనుసరించాలన్నారు. దీని కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ మాట్లాడుతూ ట్రంప్ టారీప్ చదరంగం పోటీలా ఉందని ఎద్దేవా చేశారు. ఏ దేశం సుంకాలు విధించినా దాని భారం సామాన్యులపైనే పడుతుందన్నారు. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడున్న భారతీయులకు సంకెళ్లు వేసి ఇక్కడికి తరలిస్తే కనీసం దీన్ని మోదీ ఖండించకపోవడం దారుణమన్నారు. కలుషిత్వాన్ని పెంచి పోషిస్తున్నది అమెరికానే, బిల్‌లాడన్‌ను ప్రోత్సహించింది అమెరికానే అన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చేయాలనే తీరును ప్రతి ఒకరు ఖండించాలన్నారు. సిపిఎం కార్యకర్తలు ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూనే దేశ ఔనత్యాన్ని కాపాడేందకు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ ట్రంప్ తీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. అమెరికాలోనే బడాబాబులకు మేలు జరిగేందుకు ప్రపంచంలోని 90దేశాలపై సుంకాలను ట్రంప్ పెంచాడన్నారు. వారి దృష్టంతా ఇప్పుడు వెంకటేశ్వరస్వామిపై పడిందన్నారు. బర్డులో ఉచిత శస్త్రచికిత్సలు జరగం లేదని, స్విమ్స్ అభివృద్ధికి టిటిడి రూ.100 కోట్లు ఇస్తుంటే దాన్ని అడ్డుకోవడం, స్విమ్స్‌లో ముస్లిం, క్రిస్టయన్ ఉద్యోగులు ఉండరాదని చెప్పం శోచనీయమన్నారు. గోవుల గొడవతో రాద్ధాంతం చేస్తుందని, పలమనేరు వద్ద 900 ఎకరాల భూములో గోశాల ఉంటే గోవులను ఎందుకు అక్కడికి తరలించి సంరక్షించకుడదని ప్రశ్నించారు. కల్తీనెయ్యి, భక్తుల తొక్కిసిలాటను రాజకీయం చేయడం, టిటిడి డబ్బుతో దేశ, విదేశాల్లో కల్యాణ మండపాలు కట్టించేందుకు పూనుకోవడాన్ని ఎందుకు అడ్డుకోరో సమాధానం చెప్పాలన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించేది, ప్రజల పక్షాన నిత్యం పోరాడేదే సిపిఎం ఒకటేనని తెలిపారు. లేబర్‌కోడ్‌లను వ్యతిరేకిస్తూ మే 20న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మధురైలో జరిగిన సిపిఎం జాతీయ మహాసభలకు తిరుపతి నుంచి సైకిల్‌పై వెళ్లి పోరాట స్ఫూర్తిని నింపిన చల్లా వెంకయ్య, కుప్పస్వామిలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, జనార్ధన్, టి.సుబ్రమణ్యం, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, నగర కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు


చల్లా వెంకటయ్య, కుప్పస్వామిని సత్కరిస్తున్న దృశ్యం

మేడేను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. కే సురేంద్ర అధ్యక్షతన ఆదివారం చిత్తూరు సిపిఎం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంకు రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో జిల్లాలో కార్మికుల సమస్యలపై కార్మికులు ఉద్యమించాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఏకైక కార్యక్రమాన్ని జిల్లాలో 32 మండలాల్లోనూ కార్మికవర్గం జయప్రదం చేసే విధంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని కోరారు. అలాగే కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను కార్మిక వర్గం ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలపై దశలవారీ పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురాం రాజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లి గ్రామంలో నివాసం ఉన్న వెంకట్రామిరెడ్డి కుమారుడు తేజస్ రెడ్డి (12) వేసవి సెలవుల్లో కర్ణాటక రాష్ట్రంలోని చినిగిపల్లెలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. ఆదివారం సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించాడు. తేజస్ రెడ్డి మరణించిన వార్త గంగినాయనపల్లి గ్రామంలో తెలియడంతో గ్రామం శోక సంద్రంలో మునింది. విద్యార్థి అగస్త్తి పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి ఈతకు వెళ్లి మృతి చెందాడని తెలుసుకున్న పాఠశాల చైర్మన్ మొగసాల రెడ్డప్ప, ఉపాధ్యాయులు మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


మృతుడు తేజస్ రెడ్డి (ఫైల్ ఫొటో)

పంటలపై ఏనుగుల విధ్వంసం..!



ప్రజాశక్తి -రామకుప్పం: మండలంలోని రామాపురం తండా అటవీ గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న పంటలపై శనివారం రాత్రి ఏనుగులు దాడులు చేసి అపార నష్టాన్ని కలిగించాయి. జంట ఏనుగులు గ్రామ సమీపంలో కాజు నాయక్, గోవింద నాయక్, రామ్ దాజ్ నాయక్, కాంగ్రెస్ నాయక్, అమ్ము, రామ్మూర్తి, కుమార్ నాయక్ అనే రైతులకు చెందిన రాగి, వరి, అరటి, టమోటా పంటలను తిన్నంత తిని తొక్కి నాశనం చేయడమే కాక వ్యవసాయ పరికరాలు కూడా ధ్వంసం చేశాయి. రాత్రంతా పంటల పరిసర ప్రాంతాల్లో ఏనుగులు గింకారాలతో పోరెత్తిచ్చాయి. రాత్రి సమయాల్లో ఏ వైపు ఏనుగులు పంటలపై కొస్తాయో తెలియక స్థానిక రైతులు భయాందోళనకు గురవుతున్నామన్నారు. అటవీ శాఖ అధికారులు టపాకాయలు, బాణాసంచా పేల్చి అటవీ ప్రాంతానికి తరలించేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆదివారం ఉదయం ఏనుగులు నాశనం చేసిన పంటలను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేశారు. ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం ఎకరాకు 6 వేలు మాత్రమే అందిస్తున్న పంటలు సాగు చేసేందుకు సుమారు 30 నుంచి 40 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకొని ఏనుగుల పంటలపై రాకుండా కట్టడి చేయాలని, పంట నష్టపరిహారాన్ని పెంచి అందివ్వాలని కోరుతున్నారు.

కొనసాగుతున్న ఏనుగుల దాడులు

రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని దేవళంపేట పంచాయతీ పాలెం గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున రైతు లలితమ్మకు చెందిన కొబ్బరి చెట్లను ఒంటరి ఏనుగు ధ్వంసం చేసింది. గ్రామ సమీపంలోని అడవులలో ఏనుగులు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.

ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు

జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ పురస్కారాలు

ప్రజాశక్తి-పుంగనూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లావాసులు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ పురస్కారాలు అందుకున్నారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలోని ఆనం రోటరీ హాల్లో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పెనుమూరుకు చెందిన ప్రముఖ తంత్ర జ్యోతిష్యులు చింతా రుక్మాంగద రావు, పీలేరుకు చెందిన ప్రముఖ బహుభాషా నాటక, సినిమా, లఘు చిత్రాల కళాకారుడు, పాత్రికేయుడు, సామాజిక సేవాకార్యకర్త ఖాదర్ బాష షేక్, ప్రముఖ పద్యకవి, తెలుగు భాషా సమితి అధ్యక్షులు జలకనూరి మురళీధర్ రాజు, రేగళ్ళుకు చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త యలిచెలమల షామీర్‌లు అందుకున్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి, కడపకు చెందిన ట్రాన్స్‌జెండర్, ప్రముఖ సామాజిక సేవాకార్యకర్త డాక్టర్ షేక్ సమీరా ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని విభిన్న రంగాలకు చెందిన పలువురికి జాతీయ స్థాయి ఐకాన్ పునస్కారాలను ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మేడిది వెంకటేశ్వర రావు, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు.



గల్లా అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ


సమావేశంలో మాట్లాడుతున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్

ప్రజాశక్తి- యాదమరి: మాజీమంత్రి గల్లా అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఆదివారం బెంగళూరులోని ఏఎంసి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గురజాల జగన్మోహన్, ఇతర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణలో పాల్గొని ఆమెను దుశ్శాలువ, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్లా అరుణకుమారి రాజకీయ జీవితమే స్ఫూర్తిదాయకమని తెలిపారు. సేవ ధర్మం నిలుపుకున్న ఆమె మహిళల రాజకీయ సాధనకు మార్గదర్శకురాలు అని ప్రశంసించారు. ఇప్పటి తరానికి, రాబోయే తరాలకు స్ఫూర్తి నిచ్చే వ్యక్తిత్వం అరుణ కుమారిదని కొనియాడారు. సుస్థిరమైన అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, ఆమె శ్రమించిన తీరు ఎంతో గొప్పదని వివరించారు. మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో అనేక ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యకు మార్గం వేసారని గుర్తు చేశారు.

అపోలో లీజు రద్దు కోసం ప్రజా పోరాటం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మెరుగైన వైద్యసేవలు అందిస్తామంటూ ప్రభుత్వ ఆసుపత్రిని లీజుకు తీసుకొని రోగుల ప్రాణాలను బలి తీసుకుంటున్న అపోలో వైద్య సంస్థ లీజును రద్దు చేసేంతవరకు ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామని మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు షణ్ముగం తెలిపారు. ఆదివారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా అపోలో వైద్యసంస్థలపై పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అపోలో వైద్య సంస్థల యాజమాన్యం ప్రభుత్వాన్ని మోసం చేసి రోగులను ప్రాణాలతో చెలగాటమాడుతోందని తెలిపారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయం మరొకరికి జరగరాదనే ఉద్దేశంతో అపోలోపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి అపోలో లీజును వెంటనే రద్దు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు రవీంద్ర రాజు ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో ప్రజా అభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు జాతీయ మానవ హక్కుల సంఘం నాయకురాలు శోభారాణి తెలిపారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో 50 డివిజన్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. అలాగే 2025- 26 మున్సిపల్ వార్షిక బడ్జెట్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు. దోమల నివారణ, ఇంటింటా చెత్త సేకరణ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలు నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేశారు.

ప్రజాశక్తి: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. డివిజన్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఎదురైతే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. ఎన్టీఆర్ జలాశయంలో పూర్తిస్థాయిలో నీటిమట్టం ఉంది.

ప్రజాశక్తి: ఇంటింటా చెత్త సేకరణ ఎలా నిర్వహిస్తున్నారు.?

కమిషనర్: స్వచ్ఛ చిత్తూరు పేరిట ఇంటింటా చెత్త సేకరణ తడి,పొడి చెత్త వేరుగా సేకరించడం జరుగుతోంది. ప్రజలకు మరింత సేవ అందించేలా ప్రతి డివిజన్లోనూ మేస్త్రీల ఫోన్ నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రజాశక్తి : దోమల నివారణ కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.?

కమిషనర్: దోమల నివారణ కోసం నగరంలోని మురికివాడలతోపాటు ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు పాగింగ్ యంత్రాల ద్వారా దోమలను నియంత్రించడం జరుగుతోంది. నీటి నిల్వలను గుర్తించి దోమల లార్వాను నాశనం చేసేలా ఆయిల్ బాల్స్ వేస్తున్నాం. నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోంది.

ప్రజాశక్తి: ప్రజాసమస్యల పరిష్కార వేదిక సమస్యలను పరిష్కరిస్తున్నారా?

కమిషనర్: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతోంది. ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులు సిబ్బందితో చర్చించి పరిష్కరించడం జరుగుతోంది.

ప్రజాశక్తి: 16వ ఆర్థిక సంఘం నిధుల పరిస్థితి ఏమిటి ?

కమిషనర్: ఈనెల 17వ తేదీ తిరుపతి నగరంలో 16వ ఆర్థిక సంఘం నిధుల విడుదలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర మేయర్ పాల్గొని 16 ఆర్థిక సంఘం నుంచి చిత్తూరు నగరపాలక సంస్థకు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

ప్రజాశక్తి : పన్నుల వసూలు ఎలా జరుగుతోంది..?

కమిషనర్: నగర పాలక సంస్థలు ప్రజల సౌకర్యం కోసం ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్న నిధులు అవసరం. ప్రజలు చెల్లించే వివిధ రకాల పన్నుల ద్వారా నగరపాలక సంస్థకు నిధులు సమకూరుతాయి. ఈ విషయాన్ని నగరంలోని పన్ను చెల్లింపుదారులకు తెలియజేయడం జరుగుతుంది. ఈనెల 30వ తేదీ లోపుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి వడ్డీలో 50శాతం రాయితీని అందిస్తున్నాం. పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటున అందించాలని కోరుతున్నాం.

ప్రజాశక్తి: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తున్నారా..?

కమిషనర్: చిత్తూరు నగరపాలక సంస్థ జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి పారిశుద్ధ్య కార్మికుల నియామకంపై విన్నతి చేయడం జరిగింది. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లు, యూనిఫామ్, నూనెలు, సబ్బులు అందించడం జరుగుతుంది. పారిశుద్ధ్య కార్మికుడు మృతి చెందితే మట్టి ఖర్చులకోసం రూ.15 వేలు అందిస్తున్నాం. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను చర్చిస్తూ పరిష్కరిస్తున్నాం.



పురపాలక పీఠం ఎవరికి..?

- బల నిరూపణకు సిద్ధమైన ఇరు పార్టీలు
- పోటీ పడుతున్న నాయకులు
- అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమా...?

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం పురపాలక పీఠం ఎవరు దక్కించుకుంటారా అన్న ఉత్కంఠ రాజకీయ నాయకులతో పాటు కుప్పం ప్రజలలో సైతం కొనసాగుతోంది. 2019-24 మధ్యకాలంలో రాష్ట్రంలో జరిగిన స్థానిక ఎన్నికలలో అప్పటి అధికార పార్టీ అయినా వైసీపీ అధిక సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కుప్పం పురపాలక సంఘం ఎన్నికలలో సైతం వైసిపి అధిక స్థానాలను దక్కించుకోవడంతో 16వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ సుధీర్ పురపాలక సంఘం అధ్యక్ష పదవిని సొంతం చేసుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిణామాలలో భాగంగా పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు కూటమి వైపు మొగ్గుచూపారు. ఇందులో భాగంగా కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు తన అధ్యక్ష పదవితో పాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి టిడిపిలో చేరడంతో పురపాలక సంఘం అధ్యక్ష పదవి ఖాళీ అయింది. ఈ క్రమంలో అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందా అని పలువురు నాయకులు ఎదురుచూస్తున్నారు.

బల నిరూపణకు సిద్ధమైన ఇరు పార్టీలు

కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష ఎన్నికకు రంగం సిద్ధం కావడంతో తమ బలాబలాలను నిరూపించుకోవడానికి ప్రధాన పార్టీలు అయిన టిడిపి, వైసిపి సిద్ధమయ్యింది. పురపాలక సంఘం ఎన్నికలలో వైసిపి 19 స్థానాలలో, టిడిపి 6 స్థానాలలో గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే 16వ వార్డు అభ్యర్థి తన అధ్యక్ష పదవితో పాటు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడంతో వైసిపి బలం 18కి చేరుకుంది. అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో మరో నలుగురు మంది కౌన్సిలర్ అభ్యర్థులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఎన్నికలలో 6 స్థానాలను కైవసం చేసుకున్న టిడిపి లోనికి మరో నలుగురు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులు చేరడంతో టిడిపి బలం 10కి చేరుకోగా, వైసిపి బలగం 14 పడిపోయింది. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ప్రజాప్రతినిధుల కోటాలో చిత్తూరు జిల్లా శాసనమండలి సభ్యులు, తూర్పు పట్టభద్రుల శాసనమండలి సభ్యులు, కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు ఓటు హక్కు కలిగి ఉండడంతో వైసిపి బలం 15 గా, టిడిపి బలం 12 గా నిలుస్తోంది. ఏది ఏమైనా బలనిరూపణకు సై అంటే సై అంటూ ఇరు పార్టీలు సిద్ధమవుతోంది.

పోటీ పడుతున్న నాయకులు

కుప్పం పురపాలక సంఘం అధ్యక్ష పదవి ఖాళీ అయిన నాటి నుండి ఆ పదవిని చేజిక్కించుకోవడానికి పలువురు నాయకులు పోటీపడుతున్నారు. ముఖ్యంగా 16వ వార్డు అభ్యర్థి రాజీనామాతో ఖాళీ అయిన కౌన్సిలర్ స్థానంలో తమను నూతన కౌన్సిలర్‌గా అవకాశం కల్పించి, తమను అధ్యక్ష పదవికి ఎన్నుకోవాలని పలువురు టిడిపి నాయకులు సైతం అధిష్టానానికి విన్నవించుకున్న సందర్భంలో లేకపోలేదు. ఎవరు ఎన్ని చెప్పినా కౌన్సిలర్‌కు మాత్రమే అధ్యక్ష పదవి అధిరోహించే అర్హత ఉన్నందున 19వ వార్డు కౌన్సిలర్ జిమ్ దాము, 20వ వార్డు కౌన్సిలర్ సోము అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే గత కొంతకాలంగా నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గంగా పేరుపొందిన వన్యకుల క్షత్రియ కులానికి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ సెల్వం సైతం అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. వీరు ముగ్గురు టిడిపి తరపున పోటీ పడుతుండగా వైసీపీ తరపున ముస్లిం సామాజిక వర్గానికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ హఫీజ్ పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు తగ్గట్టే వైసిపికి చెందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైతం వైసిపి తరపున హఫీజ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

పురపాలక సంఘం అధ్యక్ష ఎన్నిక సమయం రానే వచ్చింది. ఖాళీగా ఉన్న మున్సిపల్ అధ్యక్ష ఎన్నికను నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ ఆదేశాలు అందుకున్న అధికారులు నేడు సోమవారం 28వ తేదీన అధ్యక్ష ఎన్నికలను నిర్వహించడానికి సిద్ధమయ్యారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది పురపాలక సంఘం అధ్యక్ష పదవిని ఎవరు అధిరోహిస్తారా అన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది.

ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమం

- అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు
- ప్రైవేటు పాఠశాలల వైపే మొగ్గు
- విద్యార్థుల తల్లిదండ్రుల స్పందన కరువు

ప్రజాశక్తి -గంగవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నాడు నేడు' పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పక్కా భవనాలు, మౌలిక వసతులు, మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, షూలు, పాఠ్య పుస్తకాలు, అన్ని వసతులు కల్పిస్తున్నా గ్రామీణ ప్రాంతాల ప్రజలు మాత్రం ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్య, వసతులపై అవగాహన కల్పిస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలపైనే మొగ్గుచూపుతున్నారు. దీంతో అందరికీ ఉచిత విద్యను అందించాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరడం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య

మండలంలో 21 ప్రాథమిక పాఠశాలలు, 16 ఉన్నత పాఠశాలలు వున్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం, ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు వున్నారు. ఇంగ్లీషు, తెలుగు మీడియంలో విద్యను బోధిస్తున్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు వున్నాయి. మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, షూలు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందుతున్నాయి. ఇటీవల పదవ తరగతి ఫలితాల్లోనూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఏడాది గంగవరం మండలం పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 551 మందికి 373 మంది 68 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. మంచి ఫలితాలు సాధిస్తున్నా గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలపైనే మొగ్గు చూపుతున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉచిత విద్య అందుతుందని, అన్ని సౌకర్యాలతో పాటు ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు విద్య అందిస్తున్నారని అటు ఉపాధ్యాయులు, ఇటు పాఠశాల కమిటీ


అన్ని సౌకర్యాలు వున్న శివాడి ప్రభుత్వ పాఠశాల

ఛైర్మన్‌లు అవగాహన ర్యాలీలు, ప్రచారం నిర్వహిస్తున్నారు. అయినా గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించడం లేదు. కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న వారు సైతం ప్రైవేటు పాఠశాలల వైపే వెళుతున్నారు. దీంతో అందరికీ ఉచిత విద్య అందించాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరడం లేదు.

ప్రైవేటు పాఠశాలలపైనే మొగ్గు

ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. ప్రభుత్వ బడులలో పాఠాలు బాగా చెప్పరని, జవాబుదారీ తనం లేకపోవడం వల్లే తమ పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నామని కొందరు పేర్కొంటున్నారు. కూలి పనులకు వెళ్లేవారు సైతం కార్పొరేట్ స్కూళ్ల వైపు పరుగులు తీస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎల్‌కెజిలో చేర్పించడానికి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో 15 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 20 నుండి 25 వేల రూపాయలు డొనేషన్లు వసూలు చేస్తున్నారు. దీంతో పాటు యూనిఫామ్, పుస్తకాలు అంటూ వేల రూపాయలు గుంజుతున్నారు. కొన్ని పాఠశాలలు రేకుల షెడ్లకే పరిమిత మయ్యాయి. క్రీడా మైదానాలు, మరుగుదొడ్లు లేక ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారని, అలాంటి వాటిలోనే విద్యార్థులను చేర్పించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అయినా వాటిలోనే చేర్పించడం తగదని పలువురు వాపోతున్నారు.

రూ.30 నుండి రూ.50 వేల వరకు డొనేషన్

ప్రైవేటు కళాశాలలకు వెళితే యాజమాన్యం 30 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు డొనేషన్ వసూలు చేస్తున్నారు. 15 కిలోమీటర్ల దూరం నుండి వస్తున్న విద్యార్థులకు బస్సు ఫీజు రూ.15 వేలు చొప్పున సంవత్సరానికి ఒక విద్యార్థి నుండి లక్ష రూపాయలు పైబడి వసూలు చేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాలకు కొన్ని నిబంధనలు నియమిస్తే తప్ప ఈ ఆగడాలు ఆగవు..

లక్షలు ఖర్చు అవుతోంది..



నా పిల్లలను తిరుపతి కార్పొరేట్ పాఠశాలలో చేర్పించాను.. ఏడాదికి లక్ష రూపాయలు ఖర్చు అవుతోంది. మా గ్రామంలో అనేక మంది పట్టణ ప్రాంతాలలో చదువుతున్నా రని తమలాగా తమ పిల్లలు కష్టపడకుండా బాగా చదువుకొని ఉద్యోగాలు చేయాలన్న ఆశతో కూలి పనులు చేసి తమ బిడ్డలను చదివిస్తున్నాం..

- రమేష్, తాపీ మేస్త్రి.

దూరంగా చదివిస్తున్నాం..



పిల్లలు మా దగ్గరే ఉంటే సక్రమంగా చదువుకోరని మేము పనుల నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లే సమయంలో పిల్లలను చూసు కొనేవారు లేక దూర ప్రాంతలలో హాస్టల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నాం.. ఎంత డబ్బైనా ఖర్చు చేసి మా పిల్లలను బాగా చదివించి మా మాదిరి కష్టపడకుండా ఉద్యోగులు చేసుకోవాలన్న ఆశ..అందుకే పిల్లలను ఎక్కడో దూరంగా చదివిస్తున్నాం..

- చంద్రశేఖర్, తాపీ మేస్త్రి.

ప్రభుత్వ బడులలో చేర్పించేందుకు కృషి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయులు, కమిటీ ఛైర్మన్లు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి కృషి చేస్తున్నాం.. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లు, అర్హత గల ఉపాధ్యాయులు మెరుగైన విద్య అందిస్తున్నారు. పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులతోపాటు పక్కా భవనాలు, క్రీడా మైదానాలు ఉన్నాయి. విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లోనూ మెరుగుపరుస్తున్నాం.. వచ్చే ఏడాది నుండి ఎల్‌కెజి నుండి ఇంగ్లీష్ మీడియం అంగన్‌వాడీ కేంద్రం నుండి ఇంగ్లీషు పాటలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అవగాహన కల్పిస్తున్నాం..

- వేణుగోపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి.


అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు


బదిలీ పోలీసులను సన్మానిస్తున్న దృశ్యం

బదిలీ పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బదిలీపై వెళ్లిన పోలీసులకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివా రం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భం గా సిఐ శ్రీనివాసులు మాట్లాడు తూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని ప్రస్తుతం పని చేస్తున్న స్థానంలో సత్ప్రవర్తన కలి గి విధి నిర్వహణలో గుర్తింపు పొందిన వారిని సత్కరించుకోవడం మన గౌరవమన్నారు. అనంతరం బదిలీపై చిత్తూరు, పుంగనూరు, సదుం పోలీస్ స్టేషన్లకు వెళ్లిన సిబ్బంది ఏఎస్ఐ వల్లెమ్మ, కానిస్టేబుల్ ఉమాశంకర్, సురేంద్ర, అనితలను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం


ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలో ఆదివారం నిర్వహించిన టిడిపి సంస్థాగత ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. బైరెడ్డిపల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షుడిగా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, మండలం పాతపేట పంచాయతీ అధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా పృథ్వీ, బైరెడ్డిపల్లి మండలం పాతూర్ నత్తం పంచాయతీ అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం గౌడు, ప్రధాన కార్యదర్శిగా మనోహర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బైరెడ్డిపల్లి మండలం గంగి నాయనిపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా శ్రీనివాసులు వీరికి మండల టిడిపి మాజీ జెడ్పిటిసి రాధా కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి కండువా కప్పి పూలమాల వేసి అభినందనలు, ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: హర్యానా రాష్ట్రంలో వేకువ జామున విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులపై వాహనం దూసుకెళ్లడంతో అక్కడికక్కడే ఆరుగురు పారిశుధ్య కార్మికులు మృతి చెందారని, వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ , ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ నాగరాజు కోరారు. మృతులకు సంతాపం తెలుపుతూ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం మౌనం పాటిస్తూ నివాళి అర్పించారు.

పార్టీ విజయానికి ఐక్యంగా పనిచేయండి

వైసిపి ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి


కృపాలక్ష్మిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి -కార్వేటినగరం: వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా చేయాలని ఆ పార్టీ గంగాధర నెల్లూరు ఇన్‌ఛార్జి కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. ఆదివారం కార్వేటినగరం మండల నాయకులు , సమన్వయకర్త కృపాలక్ష్మిని విజయవాడలో తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గం సమన్వయ కర్త మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కలసి పని చేసి వైసిపి సత్తాను చాటి తమ అభ్యర్థులను గెలిపించుకుని వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు కానుకగా అందించాలని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, కార్వేటినగరం సర్పంచ్ ధనంజయ వర్మ, జేసీఎస్ కన్వీనర్ పురంధర్.మండల పార్టీ ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, ఉప సర్పంచ్ శేషాద్రి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ధనరాజ్ పలువురు పాల్గొన్నారు.

అర్హులందరికీ బీమా సౌకర్యం కల్పించాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాశక్తి - యాదమరి: చిత్తూరు జిల్లాలో ఉపాధిలో పనిచేస్తున్న జాబ్ కార్డు దారులకు అందరికి ప్రధాన మంత్రి యోజన పథకం కింద బీమా సౌకర్యం కల్పిస్తామని అధికారులు చెబుతున్నా కింది స్థాయిలో రాజకీయాలకు అతీతంగా ఇవ్వాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు ఆదివారం డిమాండ్ చేశారు. జిల్లాలో ఇప్పటికే ఉపాధిలో పనిచేస్తున్న వారికి సౌకర్యాలు ఏవీ కల్పించక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి బీమా అమలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

మున్సిపల్ కార్యాలయంలో స్వీకరణ

ప్రజాశక్తి- పలమనేరు: ఈ నెల 28వ తేదీ సోమవారం పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు మందిరంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు పలమనేరు ఆర్‌డివో భవాని, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.



ఉగ్రవాదం రూపుమాపాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఉగ్రవాదాన్ని రూపుమాపాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవి కోరారు . ఆదివారం రాత్రి చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతీయులను అతి కిరాతకంగా చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి జిల్లా అధ్యక్షులు ధనంజయ నాయుడు స్టేట్ యూత్ సెక్రెటరీ కృష్ణమూర్తి రెడ్డి, ఉమెన్స్ వింగ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పార్వతి చిత్తూరు జిల్లా వైస్ చైర్మన్ రాణి యాదవ్ గాయత్రి యాదవ్ జిల్లా జనరల్ సెక్రెటరీ మహిళా జనరల్ సెక్రటరీ లీలావతి, స్టేట్ సెక్రెటరీ గోపి యాదవ్ , యాదవరి మండల అధ్యక్షుడు వరదరాజులు, అన్ని నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని అధ్యయనం చేయాలి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: భారతీయ సంస్కృతిని అధ్యయనం చేయాలని సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ చిన్నస్వామి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరసత సేవ ఫౌండేషన్ పిల్లల అభివృద్ధికి, బాలవికాస పిల్లలు ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి చిన్న వయసు నుండే భక్తి భావాలను పెంపొందిస్తున్నారని, దీన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ నిర్వాహకులు వెంగల్ రెడ్డి, జమున, గురునాథయ్య , అర్జునయ్య, నారాయణస్వామి, పద్మనాభం పాల్గొన్నారు.

సునంద సేవలు అభినందనీయం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : గత 35 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ప్రధానోపాధ్యాయినిగా ఉద్యోగ విరమణ చేస్తున్న ఆర్ సునంద సేవలు అభినందనీయమని చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (చుడ) ఛైర్ పర్సన్ కటారి హేమలత ప్రశంసించారు. చిత్తూరు రూరల్ మండలం పెరుమాళ్ళకండిగ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఆర్ సునంద ఉద్యోగ విరమణ సన్మాన సభను మండల పరిధిలోని సిద్ధంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుడ ఛైర్ పర్సన్ కటారి హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ప్రపంచంలో ఇతరులనుంచి దొంగలించలేని వస్తువు విద్య మాత్రమే అవు తుందన్నారు. అలాంటి విద్యను మనసులో ఎటువంటి భేదాలు పెట్టుకోకుండా విద్యార్థులకు నిస్వార్థంతో అందించే ఉపాధ్యాయులు అందరి కంటే గొప్పవారని అభివర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, అలాంటి వృత్తికి ప్రధానోపాధ్యాయిని సునంద వన్నెతెచ్చారని ప్రశంసించారు. ఎంతోమంది కలెక్టర్లు, ఎస్పీలు, వైద్యులు, లాయర్లు, ఇతర రంగాల ప్రముఖులను, వ్యాపార వేత్తలను, ఉపాధ్యాయులు, అధ్యాపకులను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందన్నారు. అలాంటి ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చిత్తూరు జిల్లా టిడిపి



అధ్యక్షులు సిఆర్ రాజన్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి ఎం మోహన్ రాజ్ ప్రసంగించారు. సునందతో పాటు ఆమె భర్త, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం రజినీబాబు నాయుడును ప్రముఖులు, ఉపాధ్యాయులు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ సీఎంటీ త్యాగరాజులు, జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు మండల ఎంఈఓ - 2 మోహన్, చిత్తూరు మండల మాజీ ఎంఈఓ జయప్రకాష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏయం గిరిప్రసాద్, గంటామోహన్, విజయభాస్కరరెడ్డి, చంద్రశేఖర నాయుడు, చెంగల్రాయ మందడి, మధుసూదన్, వేణుగోపాల్, పట్టాభి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధి సుధాకర్‌తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ప్రధానోపాధ్యా యులు, డిఈఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, సిద్ధంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెరుమాళ్ళకండిగ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సునంద రజినీబాబునాయుడు కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కళాశాల యాజమాన్యందే బాధ్యత

- ఆస్పత్రి ఎదుట విద్యార్థి బంధువుల నిరసన
- మృతదేహం అప్పగింత
- కళాశాల ఎదుట ధర్నా

ప్రజాశక్తి - పలమనేరు: శనివారం మృతి చెందిన గంగవరం మదర్ థెరీసా కళాశాల విద్యార్థి యోగేష్ మృతికి ఆ కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని కోరుతూ విద్యార్థి బంధువులు ఆదివారం మృతదేహంతో ఆ కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంతకు ముందు పలమనేరు ఏరియా ఆస్పత్రి ఎదుట విద్యార్థి యోగేష్ మృతదేహాన్ని తమకు అప్పగించాలని కోరుతూ విద్యార్థి బంధువులు పెద్ద ఎత్తున వైద్యులతో ఘర్షణకు దిగారు. చివరికి వైద్యులు పోస్టుమార్టం అనంత రం మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు. ఆగ్రహంతో వున్న విద్యార్థి బంధువులు అక్కడి నుండి మృత దేహాన్ని మోసుకుని పాదయాత్రగా బయలుదేరి ఆరు కిలోమీటర్ల దూరంలో వున్న మదర్ థెరిసా కళాశాల గేట్లు వద్దకు చేరుకున్నారు. 'మదర్ థెరీసా కళాశాల యాజమాన్యం డౌన్..డౌన్..!' అంటూ మృత దేహంతో నిరసన వ్యక్తం చేశారు. తమ కుమారుడు మృతికి యాజమాన్యం బాధ్యత వహించాలి..' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీన్ని గమనించిన ఆ కళాశాల యాజమాన్యం ప్రస్తుతం పోలీసు బందోబస్తుతో అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. విద్యార్థి బంధువుల


విద్యార్థి మృతదేహంతో నిరసన వ్యక్తం చేస్తున్న బంధువులు

ధర్నాతో కళాశాల ప్రాంగణంలో ఉద్రిక్త వాతారణం నెలకొంది.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - యాదమరి: ఉద్యోగ విరమణ చేస్తున్న బైరెడ్డిపల్లి బాలికల పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోలా వాసును ఆదివారం పలువురు సన్మానించారు. యాదమరి మండలంలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసి, ప్రస్తుతం బైరెడ్డిపల్లి బాలికల పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయు లుగా ఉద్యోగ విరమణ చేసిన కోలా వాసుకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యదమరి ఎంఈఓ ప్రసాద్ మాట్లాడుతూ 37 సంవత్స రాలు ఉపాధ్యాయుడిగా, రిసోర్స్ పర్సన్‌గా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారని ప్రశంసించారు. యదమరి మండల టిడిపి నాయకులు వల్లేరు అమరనాథ్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ వాసు ఆదర్శనీయుడని పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేశారని తెలిపారు. ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ వాసు ఉపాధ్యాయుడిగా రాణి స్తూ ఉపాధ్యాయ సంఘం నాయకుడుగా ఉపాధ్యాయుల


కోలా వాసు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి రవీంద్రారెడ్డి చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడి, ఉపాధ్యాయ సంఘం నాయకులు అమరనాథ్ రెడ్డి, సురేష్ రెడ్డి, మణి రెడ్డి, రంగనాథం, గణపతి, ఓబుల్ రెడ్డి శివశంకర్, జగదీష్ బాల చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం పిల్లే, గుణ శేఖరన్, శేఖర్, సురేష్, భాష, మునీర్, చంద్రన్, కిషోర్, విశ్రాంత ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దె భవనంలోనే వెలుగు కార్యాలయం

- 30 ఏళ్లుగా ఇదే దుస్థితి - డ్వాక్రా మహిళలు, వెలుగు అధికారుల సమావేశాలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరులో వెలుగు కార్యాలయానికి 30ఏళ్ళుగా పక్కా భవనం సౌకర్యములేక డ్వాక్రా సంఘాలకు చెందిన పలువురు మహిళలు, కార్యాలయంలో పనిచేసే అధికారులు ఏళ్ల తరబడిగా నానావస్థలు పడుతున్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అప్పుడే ప్రతి మండలానికి డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పురోభివృద్ధికి వెలుగు కార్యాలయాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి గంగాధరనెల్లూరులో వెలుగు కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతోంది. మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ హయాంలో 2011 సంవత్సరంలో వెలుగు కార్యాలయం భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేయించారు. అదే ఏడాది సెప్టెంబర్ లో ఆ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ భవనం పిల్లర్లతో బేస్మెంట్ వరకు పనులు అయ్యాయి. స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ఆ భవనం నిర్మాణం చేయరాదని కోర్టును ఆశ్రయించడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కోర్టును ఆశ్రయించిన వ్యక్తి కొంతకాలానికి మరణించారు. డ్వాక్రా మహిళలకు


పునాదులకే పరిమితమైన నూతన కార్యాలయ భవనం

సుమారు 200 మందితో వెలుగు అధికారులు మీటింగ్ లు పెట్టాలంటేనే ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అసంపూర్తిగా ఏళ్ళ తరబడిగా పెండింగ్ లో ఉన్న వెలుగు కార్యాలయం భవనం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డ్వాక్రా సంఘాల లోని మహిళలు పలువురు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ చొరవ చూపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి -పుంగనూరు: 20 సంవత్సరాల క్రితం 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఒక వేదిక పైకి వచ్చి పాత రోజులను గుర్తు చేసుకుని ఆత్మీయ పలక రింపులు, యోగ క్షేమాలను ఒకరినొకరు తెలుసుకున్నారు. పుంగనూరు కొత్త యిండ్లు మున్సిపల్ హైస్కూలులో 2004-05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించు కున్నారు. తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకుంటూ యోగ క్షేమాల గురించి ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యా బోధన నేర్పించిన గురువులైన సదాశివారెడ్డి, మనోహర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, నాగమణి, ఉమాదేవి, జమున, మాధురి, నజీర్, ముస్తఫా, రఫిక్ లను సత్కరించి జ్ఞాపికలు అందిం చారు. 20 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయు లు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సుమల, పరిమళ, భారతి, మాధవి, గాయత్రీ, ,


పుంగనూరు సమ్మేళనంలో కలిసిన పూర్వ విద్యార్థులు

నవీన్, బాలాజీ, అజయ్, వెంకటస్వామి, సురేష్, షామీర్ లాల్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరి జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో 2005 - 2006లో పదవ తరగతి పూర్వ విద్యార్థినిలు ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి అప్పటి తమ ఉపాధ్యాయులను సత్కరించి పాదాభివందనం చేశారు. అనంతరం తాము ఈ స్థితిలో ఉన్నందుకు కారణమైన ఉపాధ్యాయులను జీవితంలో మర్చిపోలేమంటూ గతంలో జరిగిన విషయాలను గుర్తుకు చేసుకుంటూ వారి సేవలను కొనియాడారు విద్యార్థులు. పూర్వ విద్యార్థులు గీత, నిరంజని హిమబిందు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా వాట్సాప్ సామాజిక మాధ్యమంలో ఒకరినొకరు సమీకరించుకుని అపూర్వ కలయిక కోసం ఎప్పటి నుంచో ఎదురు చూశామన్నారు. తమకు చదువు చెప్పిన ఈ స్కూలుకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ప్రస్తుతం సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద విద్య నేర్చుకున్న విద్యార్థులు నేడు ఇంత గొప్పగా మమ్మల్ని సత్కరించి మా సేవలను గుర్తుంచుకోవడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో 2005 - 2006 సంవత్సర జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పలమనేరులో

క్రైం న్యూస్


పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

అక్రమ మద్యం పట్టివేత

వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి -బంగారుపాలెం: అక్రమ మద్యంను పట్టుకుని వ్యక్తిని అరెస్టు చేశామని సిఐ శ్రీనివాసు లు తెలిపారు. ఆయన కథనం మేరకు.. శనివా రం రాత్రి మండ లంలోని కోదల మడుగు పంచా యతీ సామ్నేను మిట్ట గ్రామంలో ముందస్తు అందిన సమాచారం మేరకు దాడులు చేపట్టారు. బంగారు పాళ్యం మండలం సాము చేను మిట్ట గ్రామానికి చెందిన మునస్వామి కుమారుడు వరదరాజులు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ అక్రమంగా కలిగిన 271 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామి తెలిపారు. దీని విలువ 32,522 రూపాయలలు వుంటుందని పేర్కొన్నారు. నిందితుడిని రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : రోడ్డు ప్రమాదంలో వ్యాను ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు గాయపడిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారి కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామ సచివాలయం సమీపాన ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద కొత్తపల్లి మిట్ట నుండి నెల్లేపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వెనక వైపు నుండి బొలెరో వాహనం ఢీకొంది. గాయపడిన వ్యక్తి సింగారం కొడుకు రామయ్యగా స్థానికులు గుర్తించారు. రామయ్యను 108 సాయంతో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రొంపిచర్ల : రొంపిచర్ల మండలం బండ కింద పల్లి గ్రామపంచాయతీ కమ్మోళ్లపల్లె వద్ద సుమారు (50) సంవత్సరాలు వున్న వ్యక్తి రోడ్డు పక్కన మృతి చెందాడు. ఈ వ్యక్తి ఒంటిపై దుస్తులు లేకుండా నిక్కరు మాత్రమే ధరించి ఉన్నాడు. ఇతను మూడు రోజులుగా సారా తాగి గ్రామమంతా తిరుగుతూ ఉండేవాడు. ఆదివారం మధ్యాహ్నం మద్యం తాగి మృతి చెందినట్లు స్థానిక వీఆర్ఏ ఇర్ఫాన్ అలీ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రొంపిచర్ల ఎస్ఐ బి సుబ్బారెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలిసినవారు రొంపిచర్ల ఎస్సై ఫోన్ నెంబర్ 9440900709 కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయిని సునంద సేవలు అభినందనీయం

పలు ఇళ్లలో చోరీ

ప్రజాశక్తి -బంగారుపాలెం: పలు ఇళ్లలో చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామంలో రెండు ఇళ్లలో బంగారు నగలు నగదు చోరీ జరిగినట్లు సంక్రాంతి పల్లి గ్రామంలో చెంగల్ రాయల్ కుమారుడు ఉమేష్కర్ ఇంటిలో రాత్రి సమయంలో ఎండాకాలం కావడంతో మిద్దెపై నిద్రిస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువాను తీసుకెళ్లి గ్రామ సమీపంలో పడవేసి బీరువా ధ్వంసం చేసి అందులో ఉన్న 50 గ్రాముల బంగారు నగలు 30 వేలు నగదు చోరీ చేశారు. అదే గ్రామంలో రామయ్య భార్య సునీత ఇంట్లో నూ ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువాన్ని తీసుకొని గ్రామ సమీపంలో పడవేసి బీరువాలో ఉన్న సుమారు 23 గ్రాముల బంగారు నగలు అపహరించుకుని వెళ్లారు. అదే గ్రామంలో పలు ఇళ్లలోనూ దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

ప్రజాశక్తి -రొంపిచర్ల:

విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరుతూ పులిచెర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సయ్యద్ సాహెబ్ వలి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎస్ అక్బర్, ఉపాధ్యాయులు పరిసర గ్రామాలలో ఆదివారం పర్యటించి అవగాహన కల్పించారు. పులిచెర్ల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పులిచెర్ల జడ్పీ పాఠశాలలో 560 మార్కులతో పి రమ్య మొదటి స్థానంలో, 539 మార్కులతో ఆర్ రక్షిత రెండవ స్థానంలో, 536 మార్కులతో వి రెడ్డి శ్రావణి మూడవ స్థానం సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని పాఠశాలలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు, ప్రత్యేకతను వివరిస్తూ నమోదు చేశారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగు: ఎమ్మెల్యే



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ.. మత్స్యకారుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ తిరిగిందన్నారు. ప్రధానంగా ఎన్నికల్లో ఇచ్చిన మాట నెరవేరుస్తూ.. వేట నిషేధ సమయంలో గతంలో ఇస్తున్న భృతి రూ.10వేలను రూ.20 వేలకు పెంచామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు "మత్స్యకారుల సేవలో" పేరుతో పథకం ప్రారంభించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. మొత్తం 1.29 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్లను వారి ఖాతాలో వేశారన్నారు.